ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలి

● జిల్లాను విద్యలో మొదటి స్థానంలో నిలుపుదాం ● ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్, జనవరి 30 : ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు నిరంతరం శ్రమించి చదవాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా అధికారుల సమీకృత కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని కలెక్టర్ రవినాయక్‌తో కలిసి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డిజిటల్ కంటెట్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిజిటల్ విధానంలో పాఠాలు బోధించడం వల్ల విద్యార్థుల స్మృతిలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. స్వచ్ఛంద సంస్థలు, జిల్లా అధికారులు అందరి సహకారంతో మొదలు పెట్టిన ఈ కార్యక్రమాన్ని వచ్చే సంవత్సరం 8,9 తరగతులు చదివే విద్యార్థులకు కూడా అమలు చేస్తామన్నారు. పోటీ ప్రపంచంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో సీఎంఆర్ కింద నియోజకవర్గంలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో సుమారు 2,200 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించనున్నట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ రవి నాయక్ మాట్లాడుతూ 3డీ స్టడీ మెటిరియల్‌తో బోధించడం వల్ల వారి మస్తిస్కంలో అలాగే ఉండిపోతుందన్నారు. రానున్న రెండు నెలల పదో తరగతి విద్యార్థులు మంచిగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, సమాచార శాఖ సహాయ సంచాలకులు యూ.వెంకటేశ్వర్లు, యునైటెడ్ వేస్ ఆకాడమి సీఈవో భూషణ్, రమ్మీ, మంత్రా ఆకాడమి సీఈవో కిరణ్, ధనరాజ్, ఏఎంవో బాలు యాదవ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ : విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేస్తున్న ఎమ్మెల్యే యెన్నం

జీబీపీఎల్ టోర్నీ పోస్టర్ ఆవిష్కరణ

మహబూబ్‌నగర్‌టౌన్, జనవరి 30 : బంజారాల ఆరాధ్యదైవం సంత్ సద్గురు సేవలాల్ మహారాజ్ జయంతి పురస్కరించుకొని గోర్ బంజారా ప్రీమియర్‌లీగ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జీబీపీఎల్-7 క్రికెట్ టోర్నీ పోస్టర్‌ను మంగళవారం జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంత్ సద్గురు సేవలాల్ మహారాజ్ జయంతి పురస్కరించుకొని ప్రతి ఏడాది క్రికెట్ పోటీలు నిర్వహించడంపై నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో నాయకులు రమా వాత్ శేఖర్, గోపర్ధన్, డాక్యానాయక్, ప్రవీణ్‌కుమార్, టోర్నమెంట్ చైర్మన్ రమావత్ రవిరాథోడ్, రామావాత్ బిచ్చనాయక్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరికీ మెరుగైన వైద్యం

● దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

దేవరకద్ర/మూసాపేట, జనవరి 30 : ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని దేవరకద్ర ఎమ్మెల్యే జీ. మధుసూదన్‌రెడ్డి అన్నారు. దేవరకద్ర మండలం గూరకొండ, అడ్డాకుల మండలం రాచాలలో ఏర్పాటు చేసిన ఆరోగ్య ఉప కేంద్రాలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ప్రైవేటు దవాఖానల్లో మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని అమల చేస్తుందని తెలిపారు. అనంతరం రాచాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణరావు తల్లి మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే 600 మీటర్ల పరుగు పందెంలో ప్రతిభకనబర్చిన పొన్నకల్ గ్రామానికి చెందిన చంద్రకళను ఎమ్మెల్యే అభినందించి సన్మానించారు. అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన చిన్న కాశన్నకు రూ 1.25 లక్షల ఎల్‌వోసీని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచులు తిరుపతయ్య యాదవ్, దాసరి గోవిందు, ఎంపీటీసీ శకుంతల, దేవరకద్ర ఎంపీడీవో శ్రీనివాసులు, మండల వైద్యాధికారి శరత్ చంద్ర, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

● మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

జీపీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీహరి

ఊట్కూర్, జనవరి 30: గ్రామాల అభివృద్ధితో పాటు పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని నాగిరెడ్డిపల్లి, వల్లంపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవానాలు, ఊట్కూర్‌లో మటన్ మార్కెట్‌ను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానన్నారు. 69 జీవో అమలుకు ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని, జీవో అమలైతే ఊట్కూర్ మండలంలోని వేలాది ఎకరాలకు సాగు నీరు పుష్కలంగా అందుతుందన్నారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఆయా గ్రామాల్లో సర్పంచుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్ కుమార్ గౌడ్, పీఏసీసీఎస్ వైర్మన్ బాల్‌రెడ్డి, సర్పంచులు సూర్యప్రకాశ్ రెడ్డి, శాంతమ్మ, నర్సప్ప, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ మణెమ్మ, ఎంపీటీసీలు విజయలక్ష్మి, షహనాజ్ బేగం, మోహన్‌రెడ్డి, యగ్నేశ్వర్‌రెడ్డి, లింగం, శంకర్, రవి, అశోక్ పాల్గొన్నారు.

మక్తల్‌లో..

మక్తల్,జనవరి 30: మక్తల్ మండలం సంగంబండలో మంగళవారం గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ భవనాలను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ వనజ, మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, బీకేఎస్ ఫౌండేషన్ వైర్మన్ బాలకృష్ణారెడ్డి, సర్పంచ్ కేశవ రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు బలరాంరెడ్డి, నాయకులు గోపాల్‌రెడ్డి, పాల్గొన్నారు.

పోచమ్మకు మాజీ ఎమ్మెల్యే ఆల పూజలు

పూజలో పాల్గొన్న ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్, జనవరి 30: మండలంలోని ఏవీఆర్ తండాలో మంగళవారం రాత్రి గిరిజనులు నిర్వహించిన పోచమ్మ పండుగలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్, సర్పంచ్ సభావట్ ఆంజనేయులు, మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణ గౌడ్, నాగయ్య, బీఆర్ఎస్ నాయకులు గోప్లాపూర్ సత్యనారాయణ, అశోక్‌గౌడ్, ప్రతాప్,గిరిజన నాయకులు తారునాయక్, దశరథ్, జయపాల్ పాల్గొన్నారు.

జిల్లా డీఐఈవో శ్రీధర్‌సుమన్‌కు సన్మానం

డీఐఈవోను సన్మానిస్తున్న ఒకేషనల్ కళాశాలల ప్రిన్సిపాళ్లు

పాలమూరు, జనవరి 30: మహబూబ్‌నగర్ జిల్లా ఇంటర్మీడియట్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీధర్‌సుమన్‌ను ఒకేషనల్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో ఆయా ఒకేషనల్ కళాశాలల ప్రిన్సిపాళ్లు వెంకట్‌రెడ్డి,జుట్ల సుదర్శన్, వెంకటేశ్వర్లు, శశి, ప్రేమ్‌చంద్‌నాయక్ ఉన్నారు.

అదృశ్యమైన వ్యక్తి మృతదేహం లభ్యం

జడ్చర్లటౌన్, జనవరి 30 : జడ్చర్ల మండలంలోని నక్కలబండతండా శివారులో ఉమ్మెంతల రాఘవేందర్(45) మృతదేహం లభ్యమైన ఘటన మంగళవారం చోటు చేసుకున్నది. ఎస్సై చంద్రమోహన్ కథనం మేరకు మిడ్జిల్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఉమ్మెంతల రాఘవేందర్ ఈనెల 25వ తేదీన ఇంటి నుంచి జడ్చర్లకు వెళ్తున్నట్లు కుటుంబసభ్యులతో చెప్పి బయలుదేరాడు. అదేరోజు సాయంత్రం వరకు అతను ఇంటికి చేరకపోవడంతో కుటుంబసభ్యులు మిడ్జిల్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో జడ్చర్ల మండలంలోని నక్కలబండతండా వద్ద మంగళవారం రాఘవేందర్ మృతదేహంతోపాటు అక్కడే ద్విచక్రవాహనం పడి ఉండటాన్ని స్థానికులు గుర్తించి జడ్చర్ల పోలీసులకు సమాచారం అందించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న జడ్చర్ల ఎస్సై చంద్రమోహన్ ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జడ్చర్ల మార్చురీకి తరలించారు. మృతుడి వద్ద లభించిన ఆధారాల మేరకు మృతుడి కుటుంబానికి సమాచారం అందించామని, లిఖిత పూర్వకంగా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తామని ఎస్సై తెలిపారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

మిడ్జిల్, జనవరి 30 : మిడ్జిల్ మండలంలోని భైరంపల్లి గ్రామ శివారులోని దుందుభీవాగు నుంచి ఇసుకను అక్రమంగా తరిలిస్తున్న మూడు ట్రాక్టర్లును పట్టుకున్నారు. సోమవారం రాత్రి దుందుభీవాగు నుంచి ఇసుకను తరిలిస్తుడడంతో గ్రామస్తుల సమాచారం మేరకు ట్రాక్టర్లును పట్టుకొని కేసు నమోదు చేసిన్నట్లు ఎస్సై శివనాగేశ్వర్ తెలిపారు.

అమరుల సేవలు చిరస్మరణీయం

● కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్, జనవరి 30 : దేశం కోసం అమరులైన వారి సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. మంగళవారం అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది ప్రాణాలర్పించారని, వారిని స్మరించుకునేందుకుగాను ప్రతి సంవత్సరం జనవరి 30న అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహిస్తున్నారన్నారు. జనవరి 30వ తేదీన అమరవీరుల దినోత్సవంతో పాటు దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహాత్మాగాంధీ వర్ధంతి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి రవీందర్, ఐఅండ్‌పీఆర్ ఏడీయూ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అభ్యంతరాలను త్వరగా పరిష్కరించాలి

మహబూబ్‌నగర్, జనవరి 30 : ఓటరు జాబితాపై వచ్చిన అన్ని అభ్యంతరాలను నిర్లక్ష్యం చేయకుండా త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ రవినాయక్ అన్నారు. మంగళవారం ఈఆర్వో, ఏఈఆర్వోలతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో క లెక్టర్ మాట్లాడుతూ గత అక్టోబర్ నాటికి నూతనంగా ఓటరు నమోదు, మార్పు చేర్పుల కో సం జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో కలిపి వచ్చిన ఫారాల్లో కేవలం 49 పెండింగ్‌లో ఉ న్నాయని తెలిపారు. మంగళవారం సాయంత్రంలోపు ఈ ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు. జనవరి 22 నాటికి వచ్చిన అభ్యంతరాలన్నింటినీ తక్షణమే పరిష్కరించండంపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఈఆర్వోల తోపాటు ఏఈఆర్వోలు పూర్తిస్థాయిలో అప్పగించిన పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా సమీక్షించి ప్రతి ఫిర్యాదును పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, కలెక్టర్ మోహన్‌రావు, దేవరకద్ర ఏఈఆర్వో, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఏఈఆర్వో, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న కలెక్టర్ రవినాయక్

కమ్యూనికేషన్ స్కిల్స్‌తోనే ఉద్యోగాలు సాధ్యం

సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులు, నిర్వాహకులు

జడ్చర్లటౌన్, జనవరి 30 : ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కమ్యూనికేషన్ స్కిల్స్‌తోనే ఉద్యోగాలు సాధించగలుగుతారని తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ రీజినల్ మేనేజర్ సిరాజ్ అన్నారు. తెలంగాణ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్, కెరియర్ గైడెన్స్ సెల్, ఎంటర్‌ప్రెనర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం సంయుక్త ఆధ్వర్యంలో హిందుస్థాన్ కోకాకోలా బేవరేజస్ సహకారంతో మంగళవారం జడ్చర్లలోని డాక్టర్ బీఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ టు కార్పొరేట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్‌తో ప్రైవేటు రంగ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలపై శిక్షణ అందించారు. ఇంటర్వ్యూలకు వెళ్లే ముందు రెజ్యూమ్‌ను ఎలా తయారు చేసుకోవాలనే విషయాలపై శిక్షకులు తెలిపారు. ఇంటర్వ్యూలో పాటించాల్సిన మెళకువలను వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ రీజినల్ మేనేజర్ సిరాజ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పీయ చిన్నమ్మ విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. అనంతరం శిక్షణ పొందిన 180 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు యాదయ్య, మంజుల, ఎన్.సుభాషిణి, వీరప్రతాప్, మాధవి, అనిత, భార్గవి, లత, జగన్ పాల్గొన్నారు.

వైజ్ఞానిక సందర్శనకు కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు

పాలమూరు, జనవరి 30: మహబూబ్‌నగర్ ఏనుగొండ కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు మంగళవారం వైజ్ఞానిక సందర్శనలో భాగంగా హైదరాబాద్‌లోని జాతీయ సాంకేతిక ఉద్యానవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా 6,7,8,10,12వ తరగతి విద్యార్థులకు పర్యావరణ అనుకూల నివాస గృహాల నిర్మాణం, పండ్లతో రంగుల తయారీ, సంపీడన ప్లేట్లు, బయో ఇంధన తయారీ, వర్మీ కంపోస్ట్ తయారీ విధానాన్ని ప్రత్యక్షంగా చూశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేందర్ , ఉపాధ్యాయులు దశరథరామ్,గీతాదేవి పాల్గొన్నారు.

జాతీయస్థాయి టోర్నీలో..

మహబూబ్‌నగర్‌టౌన్, జనవరి 30 : బీహార్ రాష్ట్రంలో ఈ నెల28 నుంచి మంగళవారం వరకు జరిగిన జాతీయస్థాయి గో-గేమ్ సీనియర్ టోర్నీలో తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున పాల్గొన్న జిల్లా క్రీడాకారుడు నవీన్ ప్రతిభ కనబర్చి కాంస్య పతకం సాధించాడు.

కుష్టు వ్యాధి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుదాం

ర్యాలీని ప్రారంభిస్తున్న వైస్ ప్రిన్సిపాల్ గంగాధర్

నవాబ్‌పేట, జనవరి 30 : గ్రామాలను కుష్టు వ్యాధి రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని తాసీల్దార్ మల్లికార్జునరావు కోరారు. గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో కుష్టు వ్యాధి నివారణపై అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్‌గౌడ్ పాల్గొన్నారు.

పాలమూరులో..

పాలమూరు, జనవరి 30 : స్థానిక ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జంతుశాస్త్ర అధ్యాపకుడు డా.మధుసూదన్ కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీపాద గంగధర్, అధ్యాపకులు, పాల్గొన్నారు.

ఊట్కూర్‌లో..

ఊట్కూర్, జనవరి 30 : కుష్టు వ్యాధిపై అపోహ చెందవద్దని సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి, పీహెచ్‌సీ వైద్యురాలు భవాని అన్నారు. మంగళవారం జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం, మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రతిజ్ఞ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుష్టు వ్యాధికి చికిత్స అన్ని ప్రభుత్వ దవాఖానల్లో లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ హెచ్‌ఈవో విజయకుమార్, సూపర్వైజర్ మణిమాల, పంచాయతీ కార్యదర్శి సుమలత, వైద్యసిబ్బంది ఉన్నారు.

ప్రణాళికా బద్ధంగా చదవాలి

మెటీరియల్ పంపిణీ చేస్తున్న అదనపు కలెక్టర్

నారాయణపేట టౌన్, జనవరి 30: విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదివి అత్యధిక మార్కులు సాధించాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. మంగళవారం పట్టణంలోని నైపుణ్యాభివృద్ధి శిక్షణా కేంద్రంలో జిల్లాలోని బీసీ వసతిగృహ పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా చదవాలన్నారు. అనంతరం సైకాలజిస్ట్ సుదర్శన్, ఉపాధ్యాయులు శేర్‌కృష్ణారెడ్డి, రమేశ్, క్రాంతికుమారి తదితరులు వార్షిక పరీక్షల్లో మార్కులు సాధించేందుకు విద్యార్థులకు మెళకువలు అందజేశారు. ఉపాధ్యాయుడు రామకృష్ణ విద్యార్థుల స్టడీ మెటీరియల్ కోసం రూ. 28వేల చెక్కును వారి తల్లిదండ్రులు జయశ్రీ వెంకట్రాములు చేతుల మీదుగా బీసీ సంక్షేమ శాఖాధికారి కృష్ణమాచారికి అందజేయగా అదనపు కలెక్టర్ ఆయనను అభినందించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి కృష్ణమాచారి, వార్డెన్లు మసూద్, రేణుక, మంజుల పాల్గొన్నారు.

సర్పంచ్, ఉపసర్పంచులకు ఘనసన్మానం

నవాబ్‌పేట, జనవరి 30 : మండలంలోని దేపల్లి గ్రామ సర్పంచ్ లత శ్రీనివాస్‌రెడ్డిని, ఉపసర్పంచ్ యశోధదామోదర్, వార్డు సభ్యులను మంగళవారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మంగళవారంతో సర్పంచుల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ఉపసర్పంచ్ యశోదదామోదర్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారిని పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, దామోదర్, దశరథం, బాలరాజు, రాజుయాదవ్, భాగ్యలత, తాహేరాబేగం, సలేహాబేగం, జంగయ్య, నర్సింహులు, జీవన్ ఉన్నారు.

ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్టు సెలక్షన్స్

జడ్చర్లటౌన్, జనవరి 30 : 67వ ఎస్‌జీఎఫ్ అండర్-14 విభాగం బాలుర ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్టు సెలక్షన్స్ మంగళవారం జడ్చర్లలోని మినీస్టేడియం మైదానంలో నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 200 మంది క్రీడాకారులు సెలక్షన్స్‌లో పాల్గొన్నారు. వీరిలో బ్యాటింగ్, బౌలింగ్‌లో ప్రతిభ కనబరిచిన 36 మందిని ఎంపిక చేశారు. ఎంపికైన వారిని జట్లుగా విభజించి మ్యాచ్‌లు ఆడించి ప్రతిభ కనబరిచిన వారిని ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కె. రమేశ్‌బాబు, వేణుగోపాల్, శారదాబాయి, వడ్డెన్న, పరశురాం, సెలక్షన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధి కోసం స్పెషల్ డ్రైవ్

మహబూబ్‌నగర్, జనవరి 30 : ఇజ్రాయిల్‌లో ఉద్యోగ నియామకలను సులభతరం చేయడం కోసం ఫిబ్రవరి 1వ తేదీన తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ రిక్రూట్‌మెంట్ ఎజెన్సీ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఇజ్రాయిల్‌లో నిర్మాణ కార్మికులు షటరింగ్, కార్పెంటరీ, సిరామిక్‌టైలింగ్, మేస్త్రీ రాడ్ బెడింగ్ కార్మికుల డిమాండ్ ఉన్నట్లు తెలిపారు. రూ.1.20లక్షల నుంచి రూ.1.38లక్షల వరకు ప్యాకేజీ ఉంటుందన్నారు. పై ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసేందుకు కనీసం 3 సంవత్సరాల అనుభవం, పదోతరగతి ఉత్తీర్ణత, 21 నుంచి 45 ఏండ్ల మధ్య ఉండాలని తెలిపారు. ఫిబ్రవరి 1వ తేదీన వైటీసీ బిల్డింగ్ నవాబ్‌పేట రోడ్డులో గల కార్యాలయంలో హాజరుకావాలని పేర్కొన్నారు.

నిబంధనల మేరకు వెంచర్లు ఏర్పాటు చేయాలి

మక్తల్ టౌన్ జనవరి 30 : ప్రభుత్వ నిబంధనల కనుగుణంగా లేఔట్లను ఏర్పాటు చేసుకోవాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. మక్తల్ పట్టణంలో ఏర్పాటు చేసిన వెంచర్లను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ల ఏర్పాటు చేస్తే అనుమతులు ఇవ్వమని తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, టౌన్ ప్లానింగ్ అధికారి తదితరులు ఉన్నారు.

పరిశ్రమకు భూములివ్వం

మూసాపేట, జనవరి 30 : మా భూములు పరిశ్రమకు ఇవ్వమని మండలంలోని కనకాపూర్ తండా రైతులు మంగళవారం తాసీల్దార్ బ్రహ్మంగౌడ్‌కు తేల్చి చెప్పారు. మండలంలోని కనకాపూర్ తండా, జానం పేటకు చెందిన రైతులకు జానంపేట గ్రామ శివారులో చక్రాపూర్ రోడ్డు పరిసరాల్లో భూమి ఉంది. అయితే ఆభూమిని మాకు తెలియకుండా హెచ్‌బీఎస్ పరిశ్రమ పేరుపైకి ఏలా మారుస్తారని తాసీల్దార్ తో రైతులు వాగ్వాదానికి దిగారు. తాసీల్దార్ మాట్లాడుతూ భూముల కేటాయింపు మా పని కాదని, భూ సేకరణ ఉన్నతాధికారి చేసిన ఉంటారని తెలిపారు. దానిపై మీకు అభ్యంతరాలు ఉంటే తెలపాలని వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోతామన్నారు. రైతులు మాట్లాడుతూ భూమికి బదులు మరో చోట భూమి ఇస్తే అంగీకరిస్తామని, లేదంటే పరిశ్రమ ఎదుట కుటుంబాలతో కలిసి ఆమరణనిరాహార దీక్ష చేస్తామన్నారు. మీకు న్యాయం జరిగేలా చూస్తానని తాసీల్దార్ హామీ ఇవ్వడంతో రైతులు అక్కడి నుంచి వెళ్లి పోయారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసీల్దార్ అంజనేయులు, రైతులు మెగ్యానాయక్, గోప్యానాయక్, ఉద్యనాయక్, వెంకటయ్య, అంజప్ప, లక్ష్మీనారాయణ, ప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్‌టౌన్ : నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

గాంధీజీ ఆశయసాధనకు కృషి చేయాలి

● ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్‌టౌన్, జనవరి 30: గాంధీజీ ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, క్లాక్‌టవర్‌లో గల గాంధీ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలోనాయకులు వసంత, అనిత, సీజే బెనహార్, లక్ష్మణ్‌యాదవ్, ప్రవీణ్, రామచంద్రయ్య పాల్గొన్నారు.

దేవరకద్రలో..

దేవరకద్ర రూరల్(కొకుంట్ల), జనవరి 30: కొకుంట్ల, చిన్నచింతకుంట మండల కేంద్రాల తోపాటు వివిధ గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు గాంధీజీ విగ్రహం, చిత్రపటాలకు పూలమాల నివాళులర్పించారు. కార్యక్రమంలో తాసీల్దార్లు ఎల్లన్న, కృష్ణయ్య, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మూసాపేటలో..

మూసాపేట, జనవరి 30 : తాసీల్దార్ కార్యాలయం అధికారులు గాంధీజీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసీల్దార్ ఆంజనేయులు, గిర్దావర్ రవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అడ్డాకులలో..

మూసాపేట (అడ్డాకుల), జనవరి 30 : మహాత్మగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని అడ్డాకుల బస్టాండ్ అవరణలోని మహాత్మాగాంధీ విగ్రహానికి మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా తాసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో అధికారులు గాంధీజీ చిత్ర పటాలకు పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు తదితరులు పాల